# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 324 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 2 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం): ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా

..మిగతా 2లో



# 5 నుంచి ఇంటర్ పరీక్షలు

### డిజిటల్ వాచీలు బ్యాన్

### విద్యాశాఖ కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం): ఇదంతా హైటెక్ యుగం టెక్నాలజీ చేతిలో ఉంటే ఏదైనా చేయొచ్చు. అయితే టెక్నాలజీని మంచికి ఎంతగా వాడుతున్నారో చెడుకు కూడా అంతే సమానంగా, ఇంకో మాట చెప్పాలంటే ఓ మెట్టు ఎక్కువే వాడుతున్నారు. అయితే హైటెక్ కాపీయింగ్ అనేది ఈమధ్య మరీ పెరిగిపోయింది. పరికరాలతో కాపీయింగ్ సులువుగా చేసేస్తున్నారు. అసలు టెక్నాలజీ ఉపయోగించి ఆ కాపీయింగ్ ఎలా చేస్తున్నారో కనిపెట్టడం కూడా అంత సులువు కాదు. అందుకే పరీక్షల సమయం దగ్గర పడుతున్నప్పుడు, ఇటు పరీక్షలు నిర్వహించే వారికి, తల్లిదండ్రులకు కాపీయింగ్ పై పెద్ద టెన్షన్ ఏర్పడుతుంది. ఇప్పుడు ఇంటర్ ఎగ్జామ్స్ కి టైం దగ్గర పడుతుంది. విద్యార్థులందరూ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. మార్చి ఐదు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ నిర్వహించేందుకు

..మిగతా 2లో

# మల్లన్న సస్పెండ్

### పార్టీ నియమాలు పాటించనందుకు సస్పెండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ

### ఆదేశాలు జారీ చేసిన కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి



హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్ఠానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు.

**ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్: టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్

..మిగతా 2లో



# శరవేగంగా బులెట్ ట్రైన్ పనులు

### ఆనంద్‌లో పనులు పరిశీలించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,మార్చి1 (ప్రభాత ఉదయం): బుల్లెట్ రైలు సహా, అహ్మదాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు త్వరితగతిన జరుగుతున్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణ అన్నారు. శనివారం గుజరాత్‌లోని ఆనంద్‌లో బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులను అధికారులతో కలిసి సమీక్షించిన ఆయన.. నిర్మాణ పనులు వేగంగా

..మిగతా 2లో

# విస్తరణలో నాకు మంత్రి పదవి ఇవ్వండి

### రంగారెడ్డి జిల్లాకు అన్యాయం మాత్రం చేయొద్దు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం): కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరిగినా రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో సగం జనాభా.. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నారని తెలిపారు. సగం జనాభా ఉన్న చోట ఒక్క మంత్రి కూడా లేడన్నారు. గెలిచిన వాళ్లలో తాను ఒక్కడినే ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదు అనుకుంటే.. తన స్థానంలో ఎవరిని గెలిపించమంటే వాళ్లను గెలిపిస్తానని ప్రకటించారు. గతంలో

..మిగతా 2లో

# ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు

### 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్

2

### మహిళా దినోత్సవం రోజున

# కొత్త పథకాలకు శ్రీకారం

### పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ

### మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్,మార్చి1 (ప్రభాత ఉదయం): మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె

..మిగతా 2లో

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

హామీలు అమలు చేయలేక
తనపై విమర్శలు
అబద్దాలు ప్రచారం చేస్తే
ప్రజలను నమ్మరు
సిఎం రేవంత్‌రెడ్డిపై
కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



2

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# 5 నుంచి ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి...

బోర్డ్ అని ఏర్పాట్లు చేసింది. అయితే ప్రభుత్వం కూడా పరీక్షలపై సమీక్ష నిర్వహించింది. సాధారణంగా పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ వాచీలు ఇవన్నీ పూర్తిగా బ్యాన్ చేశారు. ఇది ఎప్పటినుంచో అమల్లో ఉన్న అంశం. అయితే అన్ లాగ్ వాచ్ లు అదే మామూలు గడియారాలు చేతికి ధరించి ఎగ్జామ్స్ కు వెళ్ళవచ్చు అనేది గత సంవత్సరం వరకు ఉన్న నిబంధన. కానీ, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిపోవడంతో ఎవరు ఎక్కడ ఎలా టెక్నాలజీతో కాపీకి పాల్పడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉండటంతో అనలాగ్ వాచ్ లను కూడా ఎగ్జామ్ హాల్ లోకి అనుమతించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ సిఎస్ శాంతి కుమారి పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా గతంలో ఇంటర్ విద్యార్థులకు చేతికి అనలాగ్ వాచ్ లను అనుమతించేవారు. ఇకనుంచి అవి కూడా బ్యాన్ చేయాలని సిఎస్ అధికారులకు సూచించారు. దీంతో మార్చి 5 నుంచి జరిగే ఇంటర్ ఎగ్జామ్స్‌కి చేతికి ఎటువంటి గడియారం పెట్టుకున్న పరీక్ష హాల్లోకి అనుమతించరు. అయితే మూడు గంటల పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు టైం చూసుకుంటూ దాని అనుగుణంగా ఎగ్జామ్ రాస్తుంటారు. అందుకోసమే విద్యార్థులకు సమయం తెలిసే విధంగా ప్రతి 30 నిమిషాలకు ఒకసారి అలారం మోగించాలని దాంతోపాటు ఇన్విజిలేటర్లు కూడా ప్రతి అరగంటకి టైం చెబుతూ ఇప్పటివరకు ఎంత టైం గడిచిపోయింది.. ఇంకా ఎంత సమయం మిగిలి ఉంది.. అనేది విద్యార్థులకు చెప్పబోతున్నారు.

# శరవేగంగా బులెట్ ట్రైన్ పనులు

మొదటి పేజీ తరువాయి...

చేపడుతున్న కార్మికులను ప్రశంసించారు. 360 కిలోమీటర్ల మేర ప్రాజెక్ట్ పూర్తయ్యిందన్న ఆయన.. బుల్లెట్ ట్రైన్ ఎప్పుడు పట్టాలెక్కనుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ముంబయి- అహ్మదాబాద్ బులెట్ రైలు ప్రాజెక్ట్ కోసం నిర్మిస్తున్న 200 మీటర్ల పొడవైన స్టీల్ వంతెనను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ బ్రిడ్జ్ బరువు 1100 టన్నులకు పైగా బరువు ఉంటుందని తెలిపారు. టాటా, జేఎస్‌డబ్ల్యూ, సెయిల్ వంటి ప్రముఖ తయారీదారుల నుంచి ఉక్కును సేకరించి ఈ అధిక నాణ్యత గత సామగ్రిని ప్రాజెక్ట్ కోసం వినియోగించినట్లు ఆయన తెలిపారు. ఈ వంతెన కోసం పని చేస్తున్న శ్రామికులు, ఇంజనీర్లు గతంలో చీనాబ్, అజీ బ్రిడ్జ్ నిర్మాణంలో పనిచేశారని తెలిపారు. ఉద్ధవ్ ఠాక్రే హయాంలో ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఎటువంటి సహకారం అందలేదన్న ఆయన.. ప్రస్తుతం ఉన్న దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఉద్ధవ్ ప్రభుత్వం వల్ల ఈ ప్రాజెక్ట్ రెండున్నరేళ్లు ఆలస్యం అయ్యిందన్నారు. బు÷-లలెట్ ప్రాజెక్ట్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు.

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు


**హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం):** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్‌ఆర్‌ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మార్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తి వేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. హిందీ మాట్లాడాలని బీజేపీ చెప్తుందా అని అన్నారు.యోజక వర్గ పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగదన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పట్లోళ్ల కార్తీకరెడ్డి జన్మదిన వేడుకలు


బీఆర్ఎస్ యువనేత, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి కి భారీ గజమాల వేస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు


కార్తీక్ రెడ్డికి బొకె అందచేస్తున్న రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్


పి కార్తీక్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రక్తదానం చేసిన ఎడ్లకాడి చంద్రశేఖర్ కు సర్టిఫికెట్ అందచేస్తున్న కార్తీక్ రెడ్డి


కార్తీక్ రెడ్డి కి శుభాకాంక్షలు చెబుతున్న కొలన్ సుభాష్ రెడ్డి, జాలిగం చిత్తారి, రావుల జంగయ్య, డి రమేష్ ముదిరాజ్, తుంగ సుమన్ రెడ్డి, పచ్చ శ్రీనివాసులు తదితరులు



రక్తదానంలో పాల్గొన్న యువకులు

బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృ ద్ధి చెందాలంటే పట్లోళ్ల కార్తీక్ రెడ్డి లాంటి యువనేత సేవలు అవసరమని రాజేంద్రనగర్ కార్పోరేటర్ పి.అర్చన జయప్రకాశ్, రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి , ఎస్.వెంకటేశ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గు ప్తా, జాలిగం చిత్తారి లు అన్నారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం శ్రీనగర్ కాలనీలోని ఆయన నివాసంలో, శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలలో జరిగిన జన్మదిన వేడుకలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి. కార్తీకోరెడ్డికి భారీ గజ మాల వేయడంతో పాటు కేక్ కట్ చేయించి సన్మాణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా లో ఉన్న అనేక మంది రాజకీయనాయకులకు గురువుగా ఉన్న దివంగత నేత పటోళ్ల ఇంద్రారెడ్డి వారసునిగా పి.కార్తీక్ రెడ్డి సేవలు ఎంతగానో అవసరమన్నారు. కార్తీకరెడ్డిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు నోముల రాము యాదవ్, రావుల జంగయ్య, డి. రమేశ్ ముదిరాజ్, తుంగ సుమన్ రెడ్డి, పచ్చ శ్రీవాసులు, కొత్త, రాజశేఖర్ రెడ్డి, ఎడ్ల కాడి సూర్యం, గుమ్మడి కుమార్, పి.రమేశ్ చారి, కమల్, మైసిరెడ్డి, రాజు, చికెన్ రాజు, వి.జగదీశ్, రాజు, అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్, అశోక్ కుమార్, సందీప్, కిషోర్, అనిల్, కార్తీక్, భాస్కర్, సునీల్, పోతురాజు రమేశ్, మల్లేశ్ యాదవ్, భూదేవి, పద్మ లు పాల్గొన్నారు.

### రక్త దానం చేసిన యువకులు, పార్టీ నాయకులు :

బీఆర్ఎస్ యువనేత పి .కార్తీక్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు, యువకులు రక్తదానం చేశారు. తల సేమియా సికిల్ సేల్ సొసైటీకి చెందిన డాక్టర్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. పార్టీ నాయకులకు కార్యకర్తలకు నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసి కళ్ళను పరిశీలించారు.



కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది





# ఘనంగా కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ముచ్చింతల నాయకులు

శంషాబాద్. మార్చ్ 1(ప్రభాత ఉదయం) ప్రభాత ఉదయం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శంషాబాద్ లోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్తీక్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని తలసేమియా బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కార్తీక్ రెడ్డి ప్రారంభించారు. శంషాబాద్ రాజేంద్రనగర్ మహేశ్వరం చేవెళ్ల మొయినాబాద్ నార్సింగి మణికొండ తదితర ప్రాంతాల నుండి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు కార్తీక్ రెడ్డిని శాలువా పూలమాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ముచ్చ%శీ%తల్ గ్రామ కమిటీ అధ్యక్షులు భానురి శివశంకర్ ఆధ్వర్యంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ కాబోయే ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్ రెడ్డి. జయమ్మ శ్రీనివాస్. మండలపార్టీ అధ్యక్షుడు మోహన్ రావు. మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్. పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్. పార్టీ నాయకులు కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి కూచిరెడ్డి శంకర్ రెడ్డి. భానూరి శివశంకర్. జొన్నాడ రాఘవేందర్. కోనముల శ్రీనివాస్. మురళి గౌడ్. అశోక్. దేవరపల్లి బుచ్చిరెడ్డి. రాజేందర్. రమేష్. .కత్తుల ప్రసాద్. కడల శేఖర్..జొన్నాడ శ్రీకాంత్...చాకలి వెంకటేష్ .జొన్నాడ సామెల్. .జొన్నాడ రాఘవేంద్రర్. కత్తుల పృథ్వీరాజ్ 1. మల్లపురం సురేందర్ రెడ్డి 2. కత్తుల చంద్రబాబు 3. చాకలి చెంద్రయ్య 4. మహమ్మద్ లడ్డు 5. కావాలి పట్టాభి 6. కత్తుల బిక్షపతి 7. కత్తుల చంద్రమోహన్ జొన్నాడ కుమార్ . కత్తుల వినోద్ . కత్తుల విశాల్.. కత్తుల రూప్సాగర్ కత్తుల బాబులు . కత్తుల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణలో నాకు మంత్రి పదవి ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవాళ్లు అని గుర్తుచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలకు మంత్రి పదవి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఇక పార్టీలోకి ఎవరొచ్చినా గౌరవం ఇవ్వాలి.. కానీ పదవులు ఇవ్వొద్దు అని కోరారు. కొత్తగా చేరిన వాళ్లను మంత్రులుగా తీసుకోవద్దని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టడం సరైంది కాదని హితవు పలికారు. కనీసం పదేండ్లు కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం అవసరమైతే రాజీనామా చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఉండాలని చెప్పారు. సామాజిక సమీకరణాలు అడ్డొస్తే తాను రాజీనామా చేసి.. ఎవరినైనా గెలిపిస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేయొద్దని కోరారు. పార్టీలోకి ఎవరైనా వస్తే గౌరవం ఇవ్వాలని.. పదవులు కాదన్నారు.

# మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...



మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ పాంట్లను సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవశాత్తూ మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతానికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.



# ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు

## 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్

న్యూఢిల్లీ,మార్చి1 (ప్రభాత ఉదయం):దేశ రాజధాని దిల్లీ లో కాలుష్య నివారణకు చ ర్యలు మొదలయ్యాయి. ఇందులో బాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

# మల్లన్న సస్పెండ్

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

# కార్తిక్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎడ్లకాడి సూర్యం




రాజేంద్ర నగర్,మార్చి1(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల గొంతుక యువనాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయములో ఏర్పాటు చేయడం జరిగింది,మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యములో కార్తీక్ రెడ్డి జన్మదినం సందర్భముగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరములో రక్త దానం చేసిన ప్రేమావతి పేట్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేకర్ కి సర్టిఫికెట్ అందచేసిన కార్తీక్ రెడ్డి , కార్తిక్ రెడ్డి ని కలిసి బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ కమిటీ అధ్యక్షుడు బి.ఆర్.సుమన్,డివిజన్ నాయకులు గోల్కొండ ఉపేందర్,సునీల్ రాజ్ తదితరులు ఉన్నారు.

# కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోరెడ్డి ధర్మా రెడ్డి




రాజేంద్రనగర్,మార్చి1(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు మన శంషాబాద్ పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున జన్మదిన వేడుకలు డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది.జన్మదిన వేడుకల కార్యక్రమంలో వినాయక ప్రితం రాజు , డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వీర్లపల్లి నవీన్ కుమార్ , కట్టల గౌతమ్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్, నరేష్ ముదిరాజ్, కావలి గూడెం గిరిబాబు , శ్రావణ్ కుమార్ సందీప్ రెడ్డి, తనిష్ గౌడ్, చిన్న,,కమల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



మాదిగ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న క్యాసారం శంకర్ రావు మాదిగ తదితరులు

# మాదిగ అమర వీరులకు నివాళులు

బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం): ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు శనివారం బుద్వేల్ బాబు జగ్జీవన్ం విగ్రహం ఆవరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. మాదిగ అమర వీరులు కోనాల సురేందర్ మాదిగ, మహేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, భారతక్క, ప్రకాశ్, రవి మాదిగలు అమరులైనారని గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు క్యాసారం శంకర్ రావు మాదిగ, ననాగారి రాంచందర్ మాదిగ, కోరని వరప్రసాద్, ఎ.ఈశ్వరయ్య, అరుణ్, నర్సింహ్మా, విగ్రహం ఆవరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. కోనాల సురేందర్ మాదిగ, మహేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, భా మాదిగలు అమరులైనారని గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నామన్నారు.




## సోలీ టైర్ గ్లోబల్ స్కూల్‌లో

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

### ఆలోచింపజేసిన విద్యార్థుల ఎగ్జిబిట్లు

రాజేంద్రనగర్, మార్చి 1.(ప్రభాత ఉదయం) తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని సోలి టైర్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిల్ వసంత్ అన్నారు.శనివారం కాటేదాన్ బ్రాంచ్ సోలీ టైర్ గ్లోబల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని కట్టిపడేసింది. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయి. పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల సందడిగా మారింది. శనివారం సోలిటర్ గ్లోబల్ హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రిన్సిపల్ అనిల్ వసంత్ ప్రారంభించారు. విద్యార్థులు స్వహస్తాలతో చేసిన ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు.పరిశోధనలకు సంబంధించిన వివరాలను విద్యార్థులు, గైడ్ టీచర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తున్నమని అన్నారు.చిన్న పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పేలా ఎగ్జిబిట్లను రూపొందించి ప్రదర్శనలలో పాల్గొన్నారని ప్రశంసించారు.సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్ధమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నా రు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అముక్త రెడ్డి, ఉపాధ్యాయులు అనిత, సరిత తివారి, నస్రీన్, సునిత, అర్జున్, లక్ష్మి, రామక్రిష్ణ, మల్లేష్, విశాల్, నాజ్, రిజ్వి, స్వప్న, అంకిత, మాధవి, లలిత, రమాదేవి, శ్రవాణి , శ్రవంతి, సుజాత, పావని, రీటా వ్యాస్, పూజ, టీనా, అనిత, సువర్ణ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.




హెల్ప్ డెస్క్

# ఎల్ఆర్ఎస్ కోసం హెల్ప్ డెస్క్

బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో ఎల్ఆర్ఎస్ వివరాలను అం దజేయడం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. మార్చి 31వ తేదీ లోగా ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.




# శివరాంపల్లి సర్వారెడ్డి కాలనీలో జరిగిన చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు అరెస్ట్

బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి సర్వారెడ్డి కాలనీలో ఫిబ్రవరి 25వ తేదీన రాత్రి అన్నపూర్ణ అనే మహిళ మెడలోంచి రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయిన ఇద్దరు చైన్ స్నాచర్లతో పాటు ఆ బంగారు గొలుసును తీసుకెళ్లి విక్రయించిన మహిళ ను అత్తాపూర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి నుంచి ఒక యాక్టీవా ద్విచక్ర వాహనంతో పాటు రూ.60వేల నగదు, 17.5 గ్రాముల బంగారంను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ వెల్లడించారు. ఫిబ్రవరి 25వ తేదీన అన్నపూర్ణ(50) అనే మహిళ సర్వారెడ్డి కాలనీలో నివాసం ఉండే తన కూతురు దగ్గరకు వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు స్కూటీ వాహనంపై మాస్క్ లు ధరిం చి ఆమె మెడలోంచి రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. అన్నపూర్ణ అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ నేతృత్వంలో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు డీఐ కె రవి లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విచారణ చేయగా ఈ నేరానికి పాల్పడింది పాత నేరస్తులని తేలింది. వారిపై 80వరకు కేసులు ఉన్నటు గుర్తించారు. దీంతో చాంద్రాయణగుట్ట బండ్లగూడ ఎంఐఎం పార్టీ అఫీసు పక్కన ఉండే మహారాష్ట్ర నివాసి మీర్ ముస్తాఫ్ ఆలీ ఆలియాస్ అలీ (43), రాజేం ద్రనగర్ నౌ నెంబర్ జలాల్ బాబానగర్ ప్రాంతంలో ఉండే ఉత్తర్ ప్రదేశ్ నివాసి షేక్ కయ్యూమ్ ( 38) లు తమ టీఎస్ 12 ఈఏ 4398 స్కూటి ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేటు ను టీఎస్09ఈవై 0733గా డూప్లికేట్ నెంబర్ ప్లేట్ పెట్టి సర్వారెడ్డి కాలనీ లో బంగారు గొలుసు లాక్కొని పారి పోయారు. దీంతో వారిరువురు తో పాటు బంగారాన్ని గుల్జార్ హౌజ్ కు తీసుకువెళ్ళి రూ. 1.10లక్షలకు విక్రయించిన మీర్ ముస్తాప అలీ భార్య జాకియా సుల్తాన (52) ను కూడా అరెస్ చేసి రిమాండ్ కు తరలించారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న అత్తాపూర్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీశంకర్

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం


బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం): హైదర్ గూడ సిరిమల్లె కాలనీలో రూ.23.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను శనివారం అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజేశ్, వర్క్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా మోంద్ర సంగీత గౌరీశంకర్ మాట్లాడుతూ, నిత్యం ప్రజల మద్యలో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తున్నానన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.




పి కార్తీక్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు సంఘం నాయకులు

# యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు సంఘం నాయకులు

బుద్వేల్, మార్చి 1(ప్రభాత ఉదయం): అన్నా అంటే నేనున్నా అని స్పందించే యువ నాయకుడు, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి కార్తిక్ రెడ్డి కి రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ సంఘం నాయకులు శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శంషాబాద్ లోని బి ఆర్ ఎస్ రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు మహమ్మద్ సలీం , అప్పారెడ్డి గూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టులకు వెన్నంటి ఉండే పి. కార్తిక్ రెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.




చాంద్ ముబారక్




రంజాన్ మాసం శుభాకాంక్షలు చెబుతున్న హ్యాపీ హోమ్స్ కాలనీ కి చెందిన సయ్యద్ హిదాయతుల్ల షఫీ

# ముస్లిమ్ సోదరులకు చాంద్ ముబారక్

బుద్వేల్, మార్చి 1(ప్రభాత ఉదయం): ఈనెల 2వ తేదీ నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. రంజాన్ మాసము ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం. ఈ మాసంలో కఠోరమైన ఉపవాస దీక్షలు చేసి అల్లా ను ప్రార్థిస్తారు. శనివారం సాయంత్రం చందమామ కనిపించడంతో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైనాయి. రంజాన్ పవిత్ర మాసంలో అందరికీ మేలు కలగాలని హ్యాపీ హోమ్స్ కాలనీ ఘడా బేగ్ మసీదు కమిటీ సదర్ సయ్యద్ హిదాయతుల్ల షఫీ అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో అందరికీ మేలు జరగాలని అమెరికా న్యూయార్క్ సిటీలో ఉంటున్న షమీం సుల్తానా అల్లాను ప్రార్థించారు. రంజాన్ మాసంలో అల్లా ప్రజలందరినీ చల్లంగా చూడాలని మంజూర్ అహ్మద్, హఫీజ్‌లు అల్లాను ప్రార్థించారు.




హెల్ప్ ఆన్ వీల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

# హెల్ప్ ఆన్ వీల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుద్వేల్‌లో అన్నదానం

బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం): మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ప్రతి నెల ఒక రోజు అన్న దానం చేస్తున్న హెల్ప్ ఆన్ వీల్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు బుద్వేల్ లో అన్నదానం చేశారు. హెల్ప్ ఆన్ వీల్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బండ్లగూడెం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బండ్లగూడెం కవిత, అప్పారెడ్డిగూడెం మహేందర్, కోరని జాన్ రవి, గుంటి ప్రశాంత్, బండ్ల నరేందర్, గుంటి రవి, కోరని కుమార్, గుంటి సురేశ్ మాదిగ, బెంజమిన్, బి. రాజ్ పాల్, బండ్ల కెవిన్ లు పాల్గొన్నారు.




కళ్ళ జోళ్లు అందచేస్తున్న గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ సామ్ గుంటి

# గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 177 మందికి కళ్ల జోళ్లు పంపిణీ

బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం): ఉప్పర్ పల్లి గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం 177 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించి కంటి అద్దాలు అవసరమున్న వారి వివరాలు తీసుకున్నారు. వారందరికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ డైరెక్టర్ సామ్ గుంటి తెలిపారు. సర్వేంద్రియానం నయనాం ప్రధానం గనుక కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు కంటి చూపు తగ్గకుండ కాపాడుకునే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నపాటి జాగ్రత్తలు మన కంటికి ఎంతో ఆరోగ్యాన్నిస్తాయన్నారు. విటమిన్ ఏ ఎక్కువగా ఉండే క్యారెట్, పాలకూర, గుడ్లు, చేపలను దైనందిన జీవితంలో అహరముగా తీసుకున్నట్లయితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. జాతి, కుల, మత తారతమ్యాలు లేకుండ తమ సంస్థ అందరికి సేవలను అందిస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయడు అంటే దేవునికి సేవ చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ మేనేజర్ వినోద్ కుమార్, ఆర్గనైజర్ లూక్ జాన్సన్ లు పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గద్వాల రూరల్,మార్చి1(ప్రభాత ఉదయం) మండల పరిధిలోని కొండపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, డీఈవో, ఎంఈవో, హెచ్ఎం లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. డీఈవోగా రాజేశ్వరీ, ఎంఈవోగా విజయలక్ష్మి పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా పూజితతో పాటు ఉపాధ్యాయులుగా వర్షిణి, చైత్రమానస, వైష్ణవి, అంజలి, నందిని ఇతర విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం తిమ్మప్ప విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దిలేటి, హనుమయ్య, లక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 1 (ప్రభాత ఉదయం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రగతి నగర్ పరిధిలోని శిల్ప పారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పలు కాలనీ అభివృద్ధి కొరకు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన హన్మంత్ రెడ్డి వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ ఫెయిర్ వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి1 (ప్రభాత ఉదయం) సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గద్వాలలోని బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ లో జాతీయ సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ సైన్స్ ఫెర్ ను ప్రారంభించారు. విద్యార్థులచే ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ మరియు ప్రాజెక్టులు వివిధ దేవతల వేషాధరణలో పిల్లల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి ప్రిన్సిపాల్ సౌజన్య, సైన్స్ దినోత్సవం వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ని చూడడానికి విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలు ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ వర్క్ లను తిలకించారు. ఇలాంటి కార్యక్రమాలనునిర్వహించడం వల్ల పిల్లలకు అవగాహన మరియు విద్యపై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెరిగిన నేరాలు, హింసలు

### శాంతియుత తెలంగాణలో ఒక్కసారిగా దాడులు : హరీశ్‌రావు



హైదరాబాద్,మార్చి1 (ప్రభాత ఉదయం): ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతు న్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనా యక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడర్‌పై జరిగిన దాడే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులుకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హరీశ్‌రావు తెలిపారు.

# వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

### మహమ్మద్ అబ్బాస్



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి1(ప్రభాత ఉదయం) మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమిటీ హాల్లో అతికుర్ రెహమాన్ సభాధ్యక్షతన, అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ- వక్ఫ్ బిల్లుపై పౌర చర్చ అనే అంశంపై నిర్వహించిన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు నియమించిన జేపీసిలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన ఒక్క సవరణను కూడా ఆమోదించకుండా నియంతృత్వంగా ఆమోదించడం సరైనది కాదన్నారు. మంద బలంతో తీసుకున్న నిర్ణయాలను ఎటువంటి ప్రజాస్వామిక చర్చలు లేకుండా అమలు చేస్తున్న. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశాన్ని ఏకపక్ష విధానాలతో రాతి యుగాలలోకి నేడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని ఖండించాలని కోరారు. విభజన విద్వేష రాజకీయాలు పెంచి పోషించే ఉద్దేశంతో తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో సమాజంలో అన్ని వర్గాలు కలిసి రావాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు తిలోదకాలు ఇచ్చి ప్రజాతంత్ర హక్కులు కాలరాస్తూ చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆవాజ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జబ్బార్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫయాజ్, అఖిలపక్ష నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మధుసూదన్ బాబు, న్యాయవాది షఫీ ఉల్లా, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, బి ఆంజనేయులు, తెలంగాణ ప్రజాఫ్రంట్ ప్రభాకర్, ఇసాక్, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రహమతుల్లా,నసురుల్లా, మహబూబ్ ఆలీ, కుర్వ పల్లయ్య, గోపాల్ రెడ్డి, సాదుతుల్ల, భాష, టవర్ మక్బూల్ తాహేర్ జమాలుద్దిన్ పాల్గొన్నారు.

## ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను కేటాయించాలి



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి1(ప్రభాత ఉదయం)ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్ ను కేటాయించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ... దివ్యాంగులకు యూనిక్ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్థులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాలన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్ లను తయారు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డి. డబ్ల్యూ.ఓ. సునంద, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# మల్టీప్లెక్స్‌లకు ఊరట

### 16 ఏళ్లలోపు పిల్లలకు అనుమతి.. తదుపరి విచారణ 17కు విచారణ

హైదరాబాద్,మార్చి1 (ప్రభాత ఉదయం): మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సే కరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.

# వైభవంగా బ్రహ్మోత్సవాలు

### 11వ తేదీన ముగియనున్న ఉత్సవాలు



యాదగిరిగుట్ట,మార్చి1 (ప్రభాత ఉదయం): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలిపూజల్లో ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ప్రధాన అర్చకులు నల్లన్తీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాండూరి వెనకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగనున్నాయి. 1 నుంచి 3 వరకు సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు 'నృసింహ వైభవం' ఆధ్యాత్మిక ప్రవచనం, 9వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7న స్వామివారి ఎదుర్కోలు, 8న తిరుకల్యాణం, 11న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హెూ మం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.




## ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై దాడి చేయడమా..?

### బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడుల చేయడం హేయం : కేటీఆర్

హైదరాబాద్,మార్చి1 (ప్రభాత ఉదయం): ప్రజా పాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## లక్ష్మీగూడలో రెండు కిలోల ఎండు గంజాయి స్వాధీనం

బుద్వేల్, మార్చి1(ప్రభాత ఉదయం) ఎండు గంజాయి ని కలిగి ఉన్న ఓ యువకున్ని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి..... జల్ పల్లి ప్రాంతానికి చెందిన నవీన్ రెండు కిలోల ఎండు గంజాయిని లక్ష్మీగూడ నుంచి జల్ పల్లి కి తీసుకువెళ్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నవీన్ ను అరెస్ట్ చేసి రెండు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నవీన్ ను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608